క్లుప్తంగా

నర్సరీల పరిశీలన



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని ముదక్‌పల్లి, వడ్డెర కాలనీల్లోగల నర్సరీలను ఎంపీడీఓ లింగం నాయక్ బుధవారం పరిశీలించారు. మొక్కల పెంపకం, బ్యాగుల్లో మట్టి నింపడంపై టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలకు సూచనలు చేశారు. జీపీ సిబ్బంది ఉన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలకేంద్రంలో బుధవారం అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జనరల్ కౌన్సిల్ సమావేశ కరపత్రాలను జిల్లా కార్యదర్శి చంద్రపు సాయాగౌడ్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో ఈనెల 12న నిర్వహించే ఏఐకేఎంఎస్ సమావేశానికి రైతులు, రైతు కూలీలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. నాయకులు గంగమల్లు, గంగారాం, గంగన్న, మల్లన్న, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించండి

నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. నగరంలో కోటగల్లీలో బుధవారం పీడీఎస్‌యూ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తు, వారి సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు

నిత్యావసర సరుకుల పంపిణీ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని అర్సపల్లికి చెందిన సంగి వినోద్ గత నెల 26న గుండెపోటుతో మరణించాడు. దీంతో బుధవారం బాధిత కుటుంబానికి శ్రీలక్ష్మీ చేయూత సేవా సమితి సభ్యులు రెండు నెలలకు సరిపడ కిరాణా సామగ్రి, రూ.4వేల నగదును అందజేశారు. సంస్థ అధ్యక్షుడు వంగల రమణాచారి, సభ్యులు లక్ష్మణ్, కృష్ణమూర్తి, పూర్ణ చందర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ

నిజామాబాద్ సిటీ/నిజామాబాద్ నాగారం: పత్తిపాక ఫౌండేషన్, గరిపల్లి ట్రస్టు ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన 'లీలావతి దవే సైన్స్‌ఫిక్షన్' విద్యార్థుల రాష్ట్రస్థాయి కథల పోటీలో గుండారం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి నవీన్ ప్రతిభ చూపి, బహుమతి సాధించాడు. నవీన్ రాసిన 'మ్యాజిక్ పెన్' అనే కథ బహుమతిని గెల్చుకుంది. త్వరలో నవీన్‌కు నిర్వాహకులు బహుమతిని అందించనున్నారు. అలాగే నగరంలోని విజయ్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు కరస్పాండెంట్ ప్రభాదేవి తెలిపారు.

పన్ను వసూళ్ల లక్ష్యాన్ని పూర్తిచేయాలి

రుద్రూర్: ఇంటి పన్నుల వసూళ్ల లక్ష్యాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సిబ్బందిని జెడ్పీ సీఈవో గోవింద్ ఆదేశించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం కంపోస్ట్ షెడ్, పల్లె ప్రకృతి వనం నిర్వహణ వివరాలు తెలుసుకున్నారు. మండల అభివృద్ధి అధికారి బాల గంగాధర్, ఎంపీవో సాయిలు, జీపీ కార్యదర్శి విఠల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

హరితహారం పనుల పరిశీలన

మాక్లూర్: మండలంలోని చిన్నాపూర్ గండి నుండి రాంచంద్రపల్లి వరకు 63వ జాతీయ రహదారికి ఇరువైపులా నాటిన హరితహారం మొక్కలు, శానిటేషన్ పనులను బుధవారం డీపీవో జయసుధ పరిశీలించారు. అలాగే మొక్కలకు నీరు పోశారు. మొక్కలు ఎండిపోకుండా చూడాలని ఎంపీవో శ్రీనివాస్‌ను ఆదేశించారు. జీపీ కార్యదర్శులు కూడ రోజువారి పర్యవేక్షణ చేయాలన్నారు.

ఘనంగా ఎంఎస్‌పీ ఆవిర్భావ దినోత్సవం

నవీపేట: మండల కేంద్రంలో బుధవారం మహాజన సోషలిస్ట్ పార్టీ(ఎంఎస్‌పీ) ఆవిర్భావ వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. బోధన్ నియోజకవర్గ కన్వీనర్ మానికొల్ల గంగాధర్ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అధికారమే లక్ష్యంగా మందకృష్ణ మాదిగ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఎంఎస్‌పీ మండల నాయకులు పాల్గొన్నారు.

చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దాలి

- మేయర్ నీతూకిరణ్
- నగరంలోని డంపింగ్ యార్డు పరిశీలన



డంపింగ్‌యార్డులో చెత్తను తీసుకువచ్చిన వాహన తూకాన్ని తనిఖీ చేస్తున్న మేయర్ నీతూకిరణ్

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్‌ను చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దాడానికి కృషి చేయాలని మేయర్ నీతూకిరణ్ పారిశుధ్య సిబ్బందికి, అధికారులకు సూచించారు. మేయర్ మంగళవారం డంపింగ్‌యార్డులో జరుగుతున్న బయో మైనింగ్ పనులను పరిశీలించారు. ఆ సమయంలో డంపింగ్‌యార్డుకు చెత్తను తీసుకువస్తున్న వాహనాలల్లో సగం చెత్తను తరలించటాన్ని మేయర్ గ్రహించారు. దీంతో బుధవారం మేయర్ డంపింగ్‌యార్డులో తనిఖీలు చేశారు. చెత్తను తీసుకువచ్చే వాహనాలను పరిశీలించి, నిర్ణీత బరువు కన్న తక్కువ చెత్తను సేకరిస్తున్న వాహన డ్రైవర్లను, జవాన్లను మందలించారు. చెత్త రహిత నగరమే లక్ష్యంగా తాము పనిచేస్తుంటే మీరు ఇలా అసంపూర్తిగా పనిచేయటం సరికాదన్నారు. కలుష్య రహిత, చెత్త రహిత నగర నిర్మాణానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. నగరంలో ఎక్కడ చెత్త కనిపించిన ఆయా జోన్ల ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు చెత్తను వాహనాల ద్వారా నిండుగా తరలించే విధంగా కార్యాచరణ రూపొందించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మేయర్ హెచ్చరించారు. అనంతరం ఇన్‌చార్జి ఎంహెచ్ఓ సాజీద్ అలీ, ఆయా జోన్ల శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నటరాజ్‌గౌడ్, శ్రీకాంత్, ప్రశాంత్, మహిపాల్, సునీల్, జవాన్లను డంపింగ్ యార్డుకు పిలిపించి అక్కడే సమావేశాన్ని నిర్వహించారు. చెత్త సేకరణపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని మేయర్ హెచ్చరికలు జారీ చేశారు.

వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం..



వాకర్స్‌తో మాట్లాడుతున్న మేయర్

ప్రతిఒక్కరికి వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మేయర్ నీతూకిరణ్ అన్నారు. నగరంలోని ఐటీఐ కళాశాల మైదానంలో బుధవారం వాకర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు మేయర్ మైదానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మేయర్ వాకర్స్‌తో కలిసి వాకింగ్ చేశారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మైదానంలో నెలకొన్న సమస్యలను మేయర్ దృష్టికి తీసుకురాగా, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

ఆకట్టుకున్న టీఎల్ఎం మేళా



సిరికొండలో బోధనోపకరణాలను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మల్లారం ప్రభుత్వ పాఠశాలలో..

సిరికొండ: మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి టీఎల్ఎం మేళా ఆకట్టుకుంది. మేళాలో మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు వివిధ రకాల బోధనోపకరణాల ప్రయోగాలను రూపొందించి ప్రదర్శించారు. జెడ్పీటీసీమాన్‌సింగ్, సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ నర్రా రామారావు, ఎంఈవో శ్రీనివాస్, సర్పంచ్‌లు రాజారెడ్డి, దేవాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లారం గ్రామంలో..

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం ప్రభుత్వ పాఠశాలలో టీఎల్ఎం మేళా నిర్వహించారు. జెడ్పీటీసీ సుమలత, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, ఎంఈవో రామారావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ నగేష్, ఏఎంసీ చైర్మన్ సవిత, మండల నోడల్ అధికారి సత్యనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ముస్సిపల్ ట్యాంకర్ నీరు పక్కదారి



నిజామాబాద్ సిటీ: మున్సిపల్ ట్యాంకర్ నీళ్లు పక్కాదారి పడుతున్నాయి. మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ ఆదాయానికి గండికొడుతూ ప్రయివేట్ వ్యక్తుల నుంచి డబ్బులు తీసుకుంటూ వారికి నీటిని సరఫరా చేస్తున్నారు. బుధవారం నగరంలోని జోన్ 3 పెద్దబజార్ పోతలింగన్న గుడి వెనుకాల ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం చేపట్టగా ఆయనకు మున్సిపల్ ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేశారు. అధికారులు స్పందించి నీటి అక్రమ దందాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): మండలంలోని ధర్మారం(బి) గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల (సీవోఈ) కు చెందిన విద్యార్థినులు రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బి.సంగీత తెలిపారు. బుధవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిణులు నవనీత, సన్నిది, నవ్యలను ప్రిన్సిపల్, సిబ్బంది అభినందించారు. ఖమ్మంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని ఆమె తెలిపారు.

అక్రమ కట్టడాన్ని నిలిపేయాలని వినతి



అదనపు కలెక్టర్ చిత్రమిశ్రాకు వినతిపత్రం అందజేస్తున్న మున్నూరుకాపు సంఘ సభ్యులు

నిజామాబాద్ సిటీ: నగరంలోని ఎల్లమ్మగుట్టలోగల మున్నూరుకాపు సంఘం భవనం వెనకాల అక్రమంగా నిర్మిస్తున్న భవనాన్ని నిలిపివేయాలని సంఘ సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు బుధవారం అదనపు కలెక్టర్ చిత్రమిశ్రా, ఏసీపీ వెంకటేశ్వర్లు, నాల్గోటౌన్ ఎస్సై సందీప్‌లకు వినతి పత్రం అందజేశారు. సంఘ సభ్యులు మాట్లాడుతూ.. రోడ్డుపై అక్రమంగా భవనాన్ని నిర్మిస్తున్నారని, దీనిని ఆపాలని చెప్పగా సంఘం సభ్యులపై నిర్వహకులు దాడిచేశారన్నారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

పన్నులు సకాలంలో చెల్లించండి



మాట్లాడుతున్న మోపాల్ సర్పంచ్ రవి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): గ్రామస్తులు ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని మోపాల్ సర్పంచ్ క్యాతం రవి కోరారు. మోపాల్ గ్రామపంచాయతీలో బుధవారం సర్పంచ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గత సమావేశం తీర్మానాలపై చర్చించి, ఆదాయ, వ్యయాలు చదివి వినిపించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు. అనుమతి లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపడితే, నోటీసులిచ్చి నిలిపేస్తామని పేర్కొన్నారు. ఉపసర్పంచ్ రవికుమార్, వార్డుసభ్యులు ఉన్నారు.

వడ్డెర వృత్తిదారులకు నిధులు కేటాయించాలి



మాట్లాడుతున్న వడ్డెర సంఘ నాయకులు

నిజామాబాద్‌నాగారం: వడ్డెర వృత్తిదారులకు బడ్జెట్‌లో రూ.3వేల కోట్ల నిధులు కేటాయించాలని రాష్ట్ర అధ్యక్షుడు ఇడగొట్టి సాయిలు అన్నారు. నాందేవ్‌వాడలోని ప్రజా సంఘాల కార్యాలయంలో బుధవారం వడ్డెర వృత్తిదారుల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలోని వడ్డెరలకు ప్రమాద బీమా కల్పించలన్నారు. 50సంవత్సరాలు నిండిన వడ్డెరలకు రూ.3016 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు పల్లపు వెంకటేష్, రాష్ట్ర నాయకులు బండారు ఎల్లయ్య, దేరంగుల కృష్ణ పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



ధర్పల్లిలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్సై వంశీ కృష్ణారెడ్డి

ధర్పల్లి: సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్, చాటింగ్‌లకు దూరంగా ఉండాలని, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు.

సమాచారం..

నేడు ధర్పల్లిలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

ధర్పల్లి/ఇందల్వాయి: ధర్పల్లి సబ్ స్టేషన్‌లో గురువారం విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకు పరిష్కార వేదికను సీజీఆర్ఎఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఏడీఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు వినియోగదారుల సమస్యలపై మొబైల్ కోర్టు నిర్వహించుతామని పేర్కొన్నారు. డిచ్‌పల్లి, ఇందల్వాయి, ఎల్లారెడ్డిపల్లి, ధర్పల్లి మండలాల వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏడీఈ కోరారు.

పరీక్ష ఫీజు చెల్లించాలి

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని నిశిత అటానామస్ కళాశాలలో మొదటి సెమిస్టర్ పరీక్ష ఫీజును ఈనెల 18లోపు చెల్లించాలని ప్రిన్సిపాల్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఫీజు రూ.1000 ఉంటుందని, విద్యార్థులు సకాలంలో చెల్లించాలని ఆయన పేర్కొన్నారు.

మైనారిటీ రుణాల దరఖాస్తుల గడువు పెంపు

నిజామాబాద్ అర్బన్: మైనారిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సబ్సిడీ రుణాలకు సంబంధించి దరఖాస్తు రిజిస్ట్రేషన్ గడువును పొడిగించినట్లు మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఈనెల 9వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ తెలిపారు.

నియామకం..

బహుజన లెఫ్ట్ పార్టీ కో–కన్వీనర్‌గా..



నిజామాబాద్‌నాగారం: బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా కో – కన్వీనర్‌గా వేల్పూరు మండలం హన్మాన్ నగర్ గ్రామానికి చెందిన ద్యారంగుల రాజు నియమితులైనట్లు పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ బుధవారం తెలిపారు. జిల్లా, మండల కమిటీల నియామకంలో భాగంగా రాజును జిల్లా కో– కన్వీనర్‌గా నియమించినట్లు తెలిపారు.

ఎస్టీ బాలికల హాస్టల్ ఏర్పాటు చేయాలి



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో ఎస్టీ బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సిద్దాల నాగరాజు అన్నారు. ఈమేరకు బుధవారం ఎస్ఎఫ్ఐ నాయకులు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వేణుగోపాల్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్టీ వసతిగృహం లేకపోవడం వల్ల విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి ఎస్టీ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

కౌమారదశ మార్పులపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సంస్థ సభ్యులు

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దులం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉమెన్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ (వర్డ్) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కౌమారదశలో మార్పులపై అవగాహన కల్పించారు. సంస్థ కోఆర్డినేటర్లు సుజాత, నరేష్ మాట్లాడుతూ.. కౌమార దశలో పిల్లల్లో కలిగే మార్పులు, తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గుండారం గ్రామానికి చెందిన ఓ యువతి అదృశ్యమైనట్లు బుధవారం ఎస్సై లింబాద్రి తెలిపారు. సదరు యువతికి నెల క్రితం వివాహం జరిగింది. తనకు ఇష్టం లేని పెళ్లి చేశారని ఆమె కుటుంబ సభ్యులతో గొడవపడేది. ఈ క్రమంలో గత నెల 31న రాత్రి ఎవరికి చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. పలుచోట్ల గాలించినా ఆచూకీ లభించకపోవడంతో ఆమె భర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	55,700	వెండి (కిలో)	69,000
22 క్యారెట్స్	51,337	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	క్యాప్సికం	30	50
బెండకాయ	60	80	గాజరుగడ్డ	25	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	30	50	దోసకాయ	15	30
జెర్నిసుకాయ	30	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	20	40	గోబిగడ్డ	10	20
వంకాయ	12	24	గోబిపువ్వు	15	30
పాలకూర	15	30	బీట్‌రూట్	20	40
మెంతికూర	30	50	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	15	30
పుదీనా	40	60			

- ఇందూరు

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)
స్క్రీన్-1-ధమాకా (తెలుగు)-10.50, 01.35, 4.35, 7.25, 10.15
స్క్రీన్-2-అవతార-(తెలుగు)3డీ-12.30,7.15 10.40
స్క్రీన్-3- అవతార్-(తెలుగు) (3డీ)- 7.11

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1-కృషి -(తెలుగు) -9.50,4.20,10.50
ధమాకా -(తెలుగు)-1.20,7.50
స్క్రీన్-2-అవతార్(3డీ)-(తెలుగు)-10.10 2.10,6.10,10.10
స్క్రీన్-3- 18 పేజీలు-(తెలుగు)-11.15,02.15 05.30,10.40 -డ్రైవర్ జమున-(తెలుగు)-8.15
స్క్రీన్-4-టాప్ గేర్-(తెలుగు)-10.50,7.35
లక్కీ లక్ష్మన్-(తెలుగు) 02.15,05.30
సర్కార్(హిందీ)-4.30
రాజయోగం -(తెలుగు)-10.20

దేవి	ధమాకా
నటరాజ్	టాప్ గేర్
లలితామహల్	కృషి
శ్రీదేవి	నువ్వే నా ప్రాణం
విజయ్	అవతార్2(3డీ)-(తెలుగు)

సంక్షిప్తం

డీసీసీబీ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



ఇందూరు(నిజామాబాద్ అర్బన్): నిజామాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు క్యాలెండర్, డైరీని డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, కిష్టాగౌడ్, సాయిరెడ్డి, శరత్, శ్రీనివాస్‌రెడ్డి, సాయి కుమార్, భూమన్న, డీసీవో సింహాచలం, నాబార్డు డీడీఎం నగేష్, బ్యాంకు సీఈవో గజానంద్ పాల్గొన్నారు.

టీవీయూవీ క్యాలెండర్..



ఖలీల్‌వాడి: తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టీవీయూవీ) క్యాలెండర్‌ను ఏసీపీ వెంకటేశ్వర్ బుధవారం ఆవిష్కరించారు. టీవీయూవీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ లాల్ సింగ్, జిల్లా ఇన్‌చార్జి నవీన్, సుభాష్, ఆనంద్, మణికంఠ పాల్గొన్నారు.

పెన్షనర్ల సంఘం డైరీ, క్యాలెండర్..



నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్, డైరీని బుధవారం కలెక్టర్ నారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ చిత్రామిశ్రా ఆవిష్కరించారు. జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్, సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడ్యాల రవీందర్ పడాల భోజాగౌడ్, కోశాధికారి ఆశయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగాల భర్తీ త్వరగా పూర్తి చేయాలి



ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వం వేసిన ఉద్యోగ నోటిఫికేషన్లు అన్ని ఎన్నికలకు ముందే త్వరగా భర్తీచేయాలని బీజేపీ యువమోర్చా నాయకులు డిమాండ్ చేశారు. నిరుద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణికి నిరసనగా బుధవారం వారు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ వేణుగోపాల్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం నోటిఫికేషన్ల ద్వారా వచ్చిన డబ్బులతో ఆర్థిక ఇబ్బందులు తొలగించే ప్రయత్నంలో భాగంగానే నోటిఫికేషన్లు వేశారన్నారు. ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు కలిగోట ప్రశాంత్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.